

# తప్పటడుగు

సి.ఎన్. చంద్రశేఖర్

అది విజయవాడ రైల్వేస్టేషను. స్టేషనులోని 'కేఫ టేరియా' ప్రక్కన నిలబడి కాఫీ త్రాగుతున్నాడు శీను. ఇంతలో కృష్ణా ఎక్స్‌ప్రెస్ మరికొంతసేపట్లో ప్లాట్ ఫారం మీదికి రాబోతున్నదని అనౌన్స్‌మెంట్ వినిపించింది. శీను గబగబా త్రాగడం పూర్తిచేసి ప్లాట్‌ఫారం మీదికి చేరుకున్నాడు.

కృష్ణా ఎక్స్‌ప్రెస్ స్టేషనులోకి ప్రవేశించింది. ట్రైనుతో పాటు తానూ పరుగెత్తుతూ, ట్రైను ఆగగానే ఓ స్లీపర్ కోచ్ ముందు నిలబడి ''కూలీ.. కూలీ...సార్.. మేడమ్ కూలీ'' అని అరవ సాగాడు. ప్రయాణీకులు ఒకరి తర్వాత ఒకరు దిగుతూంటే ఆశగా వాళ్ళవైపే చూడసాగాడు. చాలామంది ఓ చేత్తో చిన్న సూట్‌కేసును సునాయాసంగా పట్టుకుని స్టేషన్ ఎంట్రన్స్ వైపు నడవసాగారు. 'లెస లగేజ్-మోర్ కంఫర్ట్ అన్న సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు వీళ్ళు' అనుకున్నాడు శీను.

ఇంతలో ట్రైను దిగుతున్న ఓ వ్యక్తిపై పడింది అతని దృష్టి. అతన్ని చూసిన వెంటనే ఒక్క క్షణం షాకయ్యాడు శీను. 'అతను శంకర్రావు కదూ. అవును. శంకర్రావే. ఏడేళ్ళ క్రిందట ఎలా ఉన్నాడో యిప్పుడూ అలాగే ఉన్నాడు. తనను చూస్తే గుర్తుపడతాడేమో. అతను ఆ పని చేసేలోగా తను యిక్కడ్నుంచి వెళ్ళిపోవడం మంచిది' అనుకుంటూ దూరంగా నడవబోయాడు. అంతలో అతను 'కూలీ' అంటూ శీనును పిలిచాడు.

శీను భుజంపై నున్న గుడ్డను తలచుట్టూ కట్టుకుంటూ, తన మొహం అతనికి కనిపించకుండా తలవంచుకొని అతని ఎదురుగా నిలబడ్డాడు.

''విశాఖకు వెళ్ళే ట్రైన్స్ ఏవైనా ఉన్నాయా యిప్పుడు?'' అతను అడిగాడు.

''ఇంకో అరగంటలో వస్తుంది సార్''

''ఏ ప్లాట్‌ఫారం మీద వస్తుంది?''

చెప్పాడు శీను.


''లగేజ్ తీసుకొస్తావా?''

''అలాగే'' అంటూ లగేజ్ అందుకోబోయాడు.

''ఎంత యివ్వమంటావు?'' అడిగాడు అతను.

''ఎంతో ఒకంత యివ్వండి సార్. పదండి'' అంటూ రెండు సూట్‌కేసులు తలపై పెట్టుకొని, ఎయిర్ బ్యాగ్ చేతిలో పట్టుకుని ముందుకు కదిలాడు శీను. అతను ప్లాస్టిక్ బుట్టను చేతిలో పట్టుకొని శీను వెనకే నడవసాగాడు.

ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం మీద లగేజ్ పెట్టి నిలబడ్డాడు శీను. అతను పదిహేను రూపాయలు శీను చేతిలో పెట్టి ''చాలా?'' అన్నాడు. శీను 'చాలు' అంటూ డబ్బులు జేబులో పెట్టుకుని అక్కడ్నుంచి కదిలాడు. వెంటనే అతనికి ఓ ఆలోచన వచ్చింది.



'ఎన్నాళ్ళనుంచో ఒంగోలుకు వెళ్ళి రావాలని అనుకుంటున్నా శంకర్రావుకు భయపడి వెళ్ళలేదు. ఇప్పుడు ఎటూ శంకర్రావు వైజాగ్ వెళ్తున్నాడు కాబట్టి తను ఒంగోలు వెళ్ళి వస్తే? సుహాసినిని చూసి రావచ్చు. ఆమెను క్షమాపణ అడిగి మనసులోని భారం తీర్చుకోవచ్చు. తన స్నేహితులను కూడా కలవవచ్చు' అనుకున్నాడు.

రాత్రి పన్నెండు గంటలకు ఒంగోలు వైపు వెళ్ళే ప్యాసింజరు ట్రైను ఎక్కాడు శీను. ఖాళీగా ఉన్న ఓ సీటులో కూర్చుని, వెనుకకు చేరగిలబడి కళ్ళు మూసుకున్నాడు. గతం అతని కళ్ళముందు మెదిలింది.

★ ★ ★

''శీనూ.. శీనూ..''

సుహాసిని పిలుపు విని ''వస్తున్నా ఆంటీ'' అంటూ పరుగెత్తుకొచ్చాడు శీను.

''నిన్న రాత్రి ఎక్కడికెళ్ళావు?'' సూటిగా అతన్నే చూస్తూ అడిగింది సుహాసిని.

''చదువుకుందామని స్నేహితుని యింటికి వెళ్ళాను. అట్నుంచి అటే సెకండ్ షో సినిమా కెళ్ళాను''

''అదేం అలవాటు? చదువుకునే కుర్రాళ్ళకి సెకండ్ షోలేమిటి?''

''నాకూ యిష్టం లేదు. ఫ్రెండ్స్ బలవంతం చేస్తే వెళ్ళాను''



సుహాసిని వాళ్ళకు సర్దిచెప్పడం జరుగుతూంటుంది. శీనుకు శంకర్రావు ఎదురు పడాలన్నా భయమే. అయితే సుహాసిని మాత్రం అతన్ని అభిమానంగా చూసుకునేది. ఆమెకు ఆరు నెలల కూతురుంది. పేరు సుష్మ. శీనుకు తండ్రి లేడు. శంకర్రావు పనిచేసే ఫ్యాక్టరీలోనే పనిచేస్తూ ప్రమాదవశాత్తూ పైనుంచి క్రిందపడి మరణించాడు. కంపెనీ నష్టపరిహారంగా యిచ్చిన డబ్బుల్ని బ్యాంకులో వేసుకుని ఆ వడ్డీతో జీవనం సాగిస్తూంది శీను తల్లి. ఓ ప్రైవేటు స్కూల్లో ఆయాగా కూడా పనిచేస్తూంది ఆమె.

★ ★ ★

ఇంటి బయట అరుగుమీద కూర్చుని తన స్నేహితుడు అమర్‌తో మాట్లాడుతున్న శీను దగ్గరికి సుహాసిని వచ్చింది.

''శీనూ. పాపను కాస్త చూసుకుంటావా? స్నానం చేసి వస్తాను. మీ అమ్మ కూడా బయటికెళ్ళినట్లున్నారు''

''అలాగే యివ్వండి'' అంటూ సుష్మను అందుకున్నాడు శీను.

సుహాసిని వెళ్ళిపోయాక ''నువ్వు చాలా అదృష్టవంతుడివిరా'' అన్నాడు అమర్ శీనుతో.

''ఎందుకు?''

''నిన్న రాత్రి మనం చూసిన సినిమాలోని టీచర్‌లా నీ ప్రక్కింట్లో ఓ

## ఛాలెంజింగ్ రోల్

**'ఐత్‌రాజ్'లాంటి చిత్రాలు మళ్ళీ మళ్ళీ రావాలనుకుంటారు సినిమా ప్రియులు. అందాలతార ప్రియాంకాచోప్రాకి అలాగే అంటోంది. ఎందుకంటే ఈ సినిమా తన కెరీర్‌లో ఛాలెంజ్‌గా నిలుస్తుందని, సినిమాలో కొన్ని పాత్రలు చేయడానికి ఎంతో కష్టపడ్డానంటోంది ప్రియాంకాచోప్రా. 'ఈ చిత్రానికి ముందు తన నటనకీ, ఇప్పటి తన నటనకి చాలా తేడా కన్పిస్తుంది. కెరీర్‌లో ముందుకెళ్ళాలంటే ఇలాంటివి తప్పనిసరి' అంటోంది.**

''ఆ విషయం నాకు ఫోన్ చేసి చెబితే మీ అమ్మతో చెప్పేదాన్నిగా. రాత్రంతా నిద్రపోకుండా ఆవిడ ఎంత ఆందోళనతో గడిపిందో తెలుసా?'' కోపంగా అంది సుహాసిని.

''సారీ ఆంటీ. ఇకపై అలా చెయ్యను''

విసురుగా మొహం త్రిప్పుకుంది సుహాసిని.

''నిజం ఆంటీ. మీ మీద ఒట్టు''

''నాకు ఒట్లపై నమ్మకం లేదు''

''మరి దేనిపై నమ్మకం ఉందో చెప్పండి''

''నీ మాట మీద నమ్మకం ఉంది. నీ ఇంటర్ చదువు పూర్తయ్యేదాకా మీ అమ్మకు చెప్పకుండా యిలా సెకండ్ షోలకు వెళ్ళి చదువు పాడు చేసుకోవనే నమ్ముతున్నాను''

''థాంక్యూ ఆంటీ''

సుహాసిని తన పోర్షన్‌లోకి వెళ్ళిపోయింది.

సుహాసిని భర్త శంకర్రావు తాముంటున్న తమ సొంత యింటిని రెండు పోర్షన్లుగా చేసి చిన్న పోర్షను శీను వాళ్ళకు అద్దెకిచ్చాడు. శంకర్రావు ఓ ఫ్యాక్టరీలో కార్మికుడు. ఎప్పుడూ సీరియస్‌గా మొహం పెట్టుకొని కనిపిస్తాడు. కోపం ఎక్కువ అతనికి. ఫ్యాక్టరీలో తరచుగా ఎవరితో ఒకరితో గొడవలు పడతుంటాడు. కొన్నిసార్లు ఆ గొడవలు యింటివరకూ రావడం,

ఆంటీ ఉంది. ఆమెకు నీవంటే యిష్టం ఉంది. ఆమెకో పాలు త్రాగే కూతురుంది. రొట్టె విరిగి నేతిలో పడటమంటే యిదేరా''

''ఛ. అలా మాట్లాడకు. నాకు అటువంటి ఆలోచనలు లేవు''

''కబుర్లు చెప్పకు. ఈ మాట నాలుగేళ్ళ ముందు అని ఉంటే నమ్మే వాడిని. మంచి వయసులో ఉన్నావు. ఆమె అందాలు అలా ఎదురుగా కనిపిస్తూ ఉన్నా చూడకుండా ఉన్నానని నీవంటే ఎలా నమ్మేది?''

''నేను నిజమే చెబుతున్నాను''

''అయితే నువ్వు బుద్ధిమంతుడవే. అంతేకాదు. చేత కాని వాడివి కూడా. నీ స్థానంలో నేనుంటే యీపాటికి ఆమె అందాల్ని ఆస్వాదించేవాడిని. దేని కైనా అదృష్టం ఉండాలి వస్తాను.''

అమర్ వెళ్ళిపోయాడు. అతని మాటలు మాత్రం శీను చెవుల్లో మళ్ళీ మళ్ళీ వినిపించసాగాయి. కొంతసేపటికి సుహాసిని వచ్చి సుష్మను అందుకుని ''థాంక్స్ శీనూ'' అని లోపలికి నడిచింది. వెళ్తున్న సుహాసిని నడుము వంకే చూడసాగాడు శీను. అతనికి ముందురోజు రాత్రి చూసిన సినిమాలోని దృశ్యాలు గుర్తుకొచ్చాయి. మలయాళం నుంచి తెలుగులోకి డబ్ చేయబడ్డ సినిమా అది. స్కూల్లో పాఠాలు చెప్పే టీచర్‌ని ప్రేమించి, కామించి, అత్యాచారం చేయబోయి జైలుపాలైన ఓ విద్యార్థి కథ అది. చిత్రం చివరలో ఓ నీతి చెప్పినా, సినిమా మొత్తం ఆ టీచర్ పాత్రధారిణిచే ఎక్స్‌పోజ్ చేయించి యువకుల మతుల్ని పోగొట్టిన సినిమా.

అప్పటివరకు శీనుకు సుహాసిని అంటే గౌరవ భావం ఉండేది. ఆ క్షణం నుంచీ ఆమెపై కోరిక మొదలైంది అతనిలో. అప్పట్నుంచీ వీలైనంత ఎక్కువసేపు సుహాసిని యింట్లో గడపసాగాడు. ఆమె అందాల్ని కళ్ళతోనే ఆస్వాదిస్తూ, ఆనందాన్ని పొందేవాడు. ఎంతో అలజడికి గురయ్యేవాడు.

క్లాసులో తన ర్యాంకు మూడు నుంచి ముప్పైకి పడిపోవడం గమనించే స్థితిలో లేడు అతను. ప్రయారిటీస్ మారిపోయాయి అతనికి. ఎలాగైనా సమయం చూసి సుహాసినిని అనుభవించాలి. అదే ప్రస్తుతం అతని మనసు నిండా ఉన్న ఆలోచన.

ఆ రోజు కాలేజీకి శెలవు. ఇంట్లో కూర్చుని చదువుకుంటున్న శీనుకు సుహాసిని గుర్తుకొచ్చింది. తల్లి బంధువుల పెళ్ళికి వెళ్ళిన విషయం, సాయంత్రం దాకా యింటికి రాదన్న విషయం కూడా గుర్తుకొచ్చింది. లేచి సుహాసిని యింట్లోకి వెళ్ళాడు. ఆ సమయంలో శంకరావు యింట్లో ఉండడని అతనికి తెలుసు. లోపల సుహాసిని మంచంపై పడుకొని నిద్రపోతూంది. ఫ్యాను గాలికి ఆమె పైట స్థానభ్రంశం చెంది ఆమె అందాలు బహిర్గతమై ఉన్నాయి. శీను పుస్తకం చేతిలో పట్టుకుని, ఆమె మొహం దగ్గరగా మంచంపై కూర్చుని, చదువుకుంటున్నట్లు నటిస్తూ ఆమెనే చూడసాగాడు.

ఎంతసేపు చూసినా తృప్తి కలగడం లేదు అతనికి. కోరికా తీరడం లేదు. మెల్లగా లేచి ఆమె ప్రక్కనే మంచం మీద పడుకున్నాడు. చేతిని ఆమె నడుము వంపు పైన వేసి మెల్లగా అదిమాడు. తర్వాత అతని చేయి ఆమె పొట్టమీద కాసేపు తారాడి పైకి వెళ్ళింది.

చటుక్కున నిద్రలేచింది సుహాసిని. ఎదురుగా శీను కనబడేసరికి ఆశ్చర్యంగా చూస్తూ లేచి కూర్చుంది. శీను కూడా వేగంగా లేచి కూర్చున్నాడు. జరిగింది అర్థమైంది ఆమెకు. చాచి అతని చెంప మీద ఒక్కటిచ్చింది.

''ఎంత ధైర్యంరా నీకు రాస్కెల్. ఫో బయటికి'' అంటూ అరచింది. భయంతో వణకుతూ నిలబడ్డాడు శీను. ఇంకెప్పుడూ అలా చెయ్యనని, ఎవరికీ చెప్పవద్దని ఆమెను బతిమాలుదామని అనుకున్నాడు శీను. అయితే భయం వల్ల అతని నోటి నుంచి ఒక్క మాట కూడా బయటకు రాలేదు.

## నేర్చుకుంటున్నా!

**'ఇండస్ట్రీకొచ్చినప్పటినుంచీ ఏ పాత్ర కోసం ఎలా నటించాలో నేర్చుకుంటూనే ఉన్నాను. ఒకోసారి నేను నటించే చిత్రాలు కాస్త సెక్సీగా ఉంటాయి. అంతమాత్రాన నన్నో సెక్సీ స్టార్‌గా జమకడితే ఎలా?' అంటోంది బిపాషాబసు. తాను నటించే చిత్రాల్లో తన పాత్రలో ఇమిడిపోవడం తన అభిమతం అని చెప్పే బిపాషా రూమర్లని పట్టించుకుంటే తెరమీద నటించడం కష్టం అంటోంది.**



''ఆయన రానీ నీ సంగతి చెబుతాను. నీ రక్తం కళ్ళజూస్తారు'' అంది ఆవేశంగా. ఆమెకు కోపంతో పాటు ఏడుపు కూడా వస్తూంది. అంత ప్రేమగా ఆదరించి, తమ్ముడిలా చూసుకున్న తనను అటువంటి దృష్టితో చూస్తాడని ఆమె ఊహించలేదు.

శీను అక్కడ్నుంచి కదిలి, పరుగెత్తినంత వేగంగా నడచుకుంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

★ ★ ★

శీను వీధులన్నీ తిరుగుతూ సాయంత్రం వరకూ గడిపాడు. అతని కళ్ళముందు సుహాసిని రుద్రరూపమే గుర్తుకొస్తూంది. ఆమె ద్వారా జరిగిన విషయం వింటే తల్లి రియాక్షన్, శంకర్రావు యాక్షన్ ఎలా ఉంటుందో తలచుకొని భయపడసాగాడు. ఇంటికి తిరిగివెళ్ళే ధైర్యం లేక రైల్వేస్టేషన్ చేరుకొని అప్పుడే కదులుతున్న ట్రైను ఎక్కేశాడు. మరుసటిరోజు తెల్లవారు ఝామున విజయవాడలో ట్రైను దిగాడు. రెండు రోజులు స్టేషన్‌లోనే ఆకలితో గడిపాడు. మూడోరోజు కళ్ళు తిరిగి పడిపోతే రామయ్య అనే ఓ రైల్వే కూలీ నీళ్ళు చల్లి స్పృహ తెప్పించాడు. శీను తను అనాథ అని చెబితే జాలి పడి తనతో ఉండనిచ్చాడు. క్రమంగా అక్కడే రైల్వే కూలీగా స్థిరపడ్డాడు. ఏడాది తర్వాత ఓ రోజు ఒంగోలు నుండి విజయవాడ వచ్చిన తన స్నేహితుని ద్వారా తల్లి మరణించిన విషయం తెలిసింది అతనికి. ఓ మూలకు పోయి భోరున ఏడ్చాడు. ఆ తర్వాత ఒంగోలుకు వెళ్ళవలసిన అవసరం లేకపోయింది అతనికి.

★ ★ ★

ఒంగోలులో ట్రైను దిగి నేరుగా సుహాసిని యింటికి వెళ్ళాడు. తాముండిన యింట్లో ఎవరో కాపురం ఉంటున్నారు. సుహాసిని ఏదో ఆఫీసులో ఉద్యోగం చేస్తూందని, సాయంత్రం యింటికి వస్తుందని చెప్పారు వాళ్ళు. ఆ యింటిని చూస్తుంటే తను తల్లితో, సుహాసినితో ఎంత ఆనందంగా గడిపేవాడో గుర్తొచ్చి ఏడుపొచ్చింది అతనికి. అక్కడ్నుంచి తన స్నేహితుల యిళ్ళకు వెళ్ళాడు. వాళ్ళలో చాలామంది డ్యాక్టర్లు, ఇంజనీర్లు అయి పట్టణాల్లో, విదేశాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఊర్లో ఉన్న ఒకరిద్దరు కూడా లెక్చరర్లుగా, టీచర్లుగా పనిచేస్తున్నారు. తన జీవితంలో అతి ముఖ్యమైన సమయంలో మనసును చదువు నుంచి మళ్ళించి, జీవితాన్ని నాశనం చేసుకున్నాడన్న బాధ అతన్ని కలచివేయసాగింది.

సాయంత్రం ఊరి చివర ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్ళాడు. దేవుణ్ణి దర్శించుకుని గుడి ఆవరణలో కూర్చున్నాడు. తను తల్లితో, సుహాసినితో అనేకసార్లు ఆ గుడికి వచ్చిన విషయం గుర్తుకొచ్చింది అతనికి. అప్పుడు తన మనసులో ఎటువంటి చెడు ఆలోచనా లేదు. తల్లితో, అక్కతో కలిసి వచ్చిన ఫీలింగే ఉండేది. 'ఆరోజు సెకండ్ షోకు వెళ్ళి వచ్చిన

రోజు తన జీవితంలో అతి చెడ్డరోజు' అనుకున్నాడు.

రాత్రి ఏడు గంటలకు సుహాసిని యింటికి వెళ్ళాడు. సుహాసిని అతన్ని గుర్తుపట్టలేదు. శీను తనెవరో చెప్పాక గుర్తుపట్టింది.

''ఏమైపోయావు యిన్నేళ్ళూ?'' ఆశ్చర్యంగా అడిగింది.

చెప్పాడు శీను. అయితే రైల్వే కూలీగా ఉన్న విషయం చెప్పలేదు. విజయవాడలో ఉద్యోగం చేస్తున్నానని చెప్పాడు.

''ఆ రోజు నేను చేసిన తప్పునకు ఎంతో బాధపడుతున్నాను. మిమ్మల్ని కలిసి క్షమాపణ అడుగుదామని వచ్చాను. నేను చూసిన సినిమా, నా స్నేహితుని మాటలు నన్ను పెడదోవ పట్టించాయి. మీరు శంకర్రావుతో చెప్పి నన్ను కొట్టిస్తానని అన్నాక నాకు చాలా భయం వేసింది. అందుకే విజయవాడ పారిపోయాను'' అన్నాడు శీను.

''నీతో అలా అన్నాను కానీ ఆయనతో చెబితే నిన్ను చంపేస్తారేమోనన్న భయం కలిగింది. అందుకని ఆ ఆలోచన మానుకున్నాను. నీతో మంచిగా మాట్లాడి దారికి తేవాలని అనుకున్నాను. కాని నీవు నాకు ఆ అవకాశం యివ్వకుండా వెళ్ళిపోయావు'' అంది సుహాసిని.

షాక్ తిన్నట్టు చూస్తూండిపోయాడు శీను. 'తను సుహాసినితో ఆ విధంగా ప్రవర్తించి ఓ తప్పు చేస్తే, యింట్లో నుంచి పారిపోయి మరో తప్పు చేశాడు. ఆ రోజు కాస్త ధైర్యం చేసి ఆగి ఉంటే యీనాడు తన జీవితం యిలా ఉండేది కాదు' అనుకున్నాడు.

లేచి నిలబడిన శీనును చూసి ''అప్పుడే లేచావేం? భోజనం చేసి వెళ్ళు'' అంది సుహాసిని.

''ఫర్వాలేదు. ఓ ఫ్రెండు భోజనానికి పిలిచాడు'' అతనికి అక్కడ ఉండేకొద్దీ బాధ ఎక్కువవుతూంది. అందుకే అబద్ధం చెప్పాడు. నిజానికి అతని స్నేహితులెవరూ అతన్ని భోజనానికి పిలువలేదు. ముక్తసరిగా మాట్లాడి పంపించారు. అంతే.

''మీ అమ్మ పోయిన విషయం నీకెప్పుడు తెలిసింది?'' సుహాసిని అడిగింది.

''ఆవిడ పోయిన ఆరు నెలల తరువాత తెలిసింది''

''పాపం నీ మీద బెంగతోనే పోయింది. నీకు కబురు చేద్దామంటే నీవెక్కడున్నావో తెలియదు. ఈయనే అన్ని కార్యాలూ జరిపించారు''

శీనుకు ఏడుపుముంచుకొచ్చింది. కుర్చీలో కూర్చుని చేతుల్తో మొహం కప్పుకుని ఏడవసాగాడు.

''శీనూ..ప్లీజ్..ఏడవకు. అమ్మ పోయినా యీ అక్క వుంది నీకు'' అంది సుహాసిని ఓదారుస్తూ.

శీను కళ్ళు తుడుచుకుని ''శంకర్రావుగారు లేరా?'' అని అడిగాడు.

''లేరు. వైజాగ్ వెళ్ళారు. ఆయన అక్కయ్య కూతురి పెళ్ళి. మేమూ ఈ ఆదివారం బయలుదేరుతున్నాం''

''సుష్మ..''

''ట్యూషన్‌కెళ్ళింది''

మళ్ళీ లేచి నిలబడ్డాడు శీను.

''శీనూ...నువ్వు పెళ్ళి చేసుకున్నావా?''

లేదన్నట్టు తల అడ్డంగా ఊపాడు.

''తొందరగా చేసుకో''

నవ్వాడు శీను. ఆ నవ్వులో జీవం లేదు. నిర్లిప్తత ఉంది. నిరాశ ఉంది. 'ఆరోజు తన బుద్ధి వక్రించకుండా ఉంటే ఈరోజు సక్రమంగా పెళ్ళి చేసుకుని, సంసార జీవితాన్ని అనుభవిస్తూ, పిల్లాపాపలతో హాయిగా ఉండేవాడు' అనుకున్నాడు.

అతని మొహంలోని భావాల్ని చదివినట్లు సుహాసిని ''ఇప్పటికీ మించిపోయింది లేదు శీనూ. నీవు ప్రైవేటుగా చదివి డిగ్రీ పూర్తి చెయ్యి. పట్టుదలతో కృషి చేస్తే అది అసాధ్యమేమీ కాదు. ఇంటర్‌లో నువ్వు ర్యాంకు స్టూడెంట్‌వన్న విషయం మరచిపోవద్దు. డిగ్రీ అయ్యాక ఏదైనా ఉద్యోగం దొరుకుతుంది. అప్పుడు ఈ కూలిపని మానెయ్యవచ్చు. నీకు నచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవచ్చు'' అంది.

ఆమె నోట 'కూలి' అన్న పదం విని ఆశ్చర్యంగా ఆమె వైపు చూశాడు.

''ఆయన ఉదయం ఫోన్ చేశారు. విజయవాడ స్టేషన్‌లో నిన్ను చూసిన విషయం చెప్పారు. నువ్వు ఆయన్ను పలకరించకపోయేసరికి నువ్వేనా కాదా అన్న అనుమానం వచ్చి నిన్ను పలకరించలేదట. ఆయన అటు వెళ్ళగానే నువ్వు యిటు వచ్చావని అర్థమైంది నాకు''

శీను మొహంలో గిల్టీ ఫీలింగ్ కనిపించింది ఆమెకు.

''బాధపడకు శీనూ. నువ్వు దొంగతనం చేయడం లేదు. కష్టపడి సంపాదించుకుంటున్నావు. అయితే నువ్వు యింకా ఎదగాలి. నీ జీవితం అందంగా మలచుకోవడానికి నీకు ఎన్నో అవకాశాలున్నాయి. నేను చెప్పినట్లు చదువు పూర్తి చెయ్యి. నీకు ఉద్యోగం చూపించే బాధ్యత నాది. మంచి అమ్మాయిని చూసి పెళ్ళి చేసే బాధ్యత కూడా నాదే'' నవ్వుతూ అంది.

''అలాగే. మీ సలహా పాటిస్తాను. డిగ్రీ తెచ్చుకుని మిమ్మల్ని కలుస్తాను'' దృఢ నిశ్చయంతో అన్నాడు శీను. తర్వాత ఆమె దగ్గర శెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

సుహాసిని మనసంతా బాధగా అన్పించింది.

'శీను జీవితం అలా కావడానికి కారణం అతనే అయినా తన తప్పు కూడా ఉంది. వయసులో ఉన్న కుర్రవాడితో చనువుగా, కాస్త అజాగ్రత్తగా ప్రవర్తించింది. తను అతన్ని ఓ తమ్ముడిలాగే భావించి ఉండవచ్చు. కాని వయసులో ఉన్నప్పుడు సొంత అన్నదమ్ములతోనే జాగ్రత్తగా ఉండాలంటారు పెద్దలు.

శీనులో మార్పును గమనించి, అతన్ని కాస్త దూరంగా పెట్టి ఉంటే వాడి జీవితం యిలా అయ్యేది కాదు' అనుకుంది సుహాసిని.

☆

## అసలేం జరిగిందో!

**తారలు తమ ఇమేజ్‌కి తగ్గట్టుగా ప్రవర్తించాలనుకుంటారు. ఒక్కోసారి ఇది తారుమారు అవుతుంటుంది. మొన్నామధ్య ఓ పార్టీలో మనీషాకొయిరాలాకి చేదు అనుభవం ఎదురైంది. ఈ పార్టీకి హాజరైన మనీషా కొయిరాలా నాటకీయ పరిణామంతో బయటపడింది. పార్టీకి వెళ్లేటప్పుడు ఉన్న ఆనందం వచ్చేటప్పుడు ఆమెలో కన్పించలేదు. కాళ్లకి ఉండాల్సిన ఫుట్‌వేర్ ఆమె చేతిలో కన్పించాయట. కారణమేంటో, అసలేం జరిగిందో ఆమెనే అడగాలేమో!**

